


**Expert Talk on Skills, Mindset & Strategies for a Successful Career organized by T&P Cell on 27-06-2026**


Innovate — and Use AI
MALINENI


Thriving in the
AI Era
AI


MALINENI



# మలినేని మహిళా ఇంజనీరింగ్ కళాశాల










vivo T4 Pro
RKjaidevs picture Kornepadu Andhra Pradesh 06/27/2026, 15:30


MALINENI
vivo T4 Pro
RKjaidevs picture Kornepadu Andhra Pradesh 06/27/2026, 15:03

# ఏఐ యుగానికి సిద్ధమవ్వాలని విద్యార్థినులకు పిలుపు

**గుంటూరు జిల్లా సూర్య బ్యూరో:** గుంటూరు జిల్లా పుల్లడిగుంటలోని మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజినీరింగ్ కళాశాల స్వయంప్రతిపత్తి సంస్థలో ప్లేస్ మెంట్స్ మరియు శిక్షణ విభాగం, కెరీర్ మార్గదర్శక విభాగం సంయుక్త ఆధ్వర్యంలో "ఏఐ యుగంలో విజయవంతమైన కెరీర్ కోసం నైపుణ్యాలు, ఆలోచనా విధానం, వ్యూహాలు" అనే అంశంపై ప్రత్యేక నిపుణుల ప్రసంగ కార్యక్రమం 2026 జూన్ 27న మధ్యాహ్నం 2:00 గంటలకు కళాశాల సదస్సు మందిరంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య వక్తలుగా అమెరికాలోని డెల్ టెక్నాలజీస్ సంస్థలో సీనియర్ సాంకేతిక నాయకుడిగా సేవలందిస్తున్న రంజిత్ కొల్లు, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం రెక్టర్ శివరామ ప్రసాద్ పాల్గొని విద్యార్థినులకు భవిష్యత్ సాంకేతిక ప్రపంచంలో అవసరమైన నైపుణ్యాలపై సమగ్ర అవగాహన కల్పించారు. రంజిత్ కొల్లు మాట్లాడుతూ కృత్రిమ మేధస్సు ప్రపంచవ్యాప్తంగా అన్ని రంగాల్లో విప్లవాత్మక మార్పులకు కారణమవుతోందని, భవిష్యత్ ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవాలంటే సాంకేతిక పరిజ్ఞానంతో పాటు సమస్య పరిష్కార సామర్థ్యం, సమర్థవంతమైన సంభాషణ నైపుణ్యం, విమర్శనాత్మక ఆలోచన, సృజనాత్మకత, నిరంతర అభ్యాసం వంటి లక్షణాలను అలవర్చుకోవాలని సూచించారు. కృత్రిమ మేధస్సును భయపడకుండా దానిని సమర్థంగా వినియోగించుకుంటే ఉద్యోగ



అవకాశాలతో పాటు వినూత్న ఆవిష్కరణలకు కూడా మార్గం సుగమమవుతుందని వివరించారు.

శివరామప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు తమ లక్ష్యాలను స్పష్టంగా నిర్దేశించుకుని క్రమశిక్షణ, అంకితభావం, సానుకూల దృక్ప థంతో ముందుకు సాగాలని, సాంకేతిక విజ్ఞానంతో పాటు వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాలు, నైతిక విలువలు, సామాజిక బాధ్యత కూడా విజయవంతమైన వృత్తి జీవితానికి బలమైన పునాదులని పేర్కొన్నారు. కార్యక్రమంలో కృత్రిమ మేధస్సు ప్రభావం, భవిష్యత్ ఉద్యోగ ధోరణులు, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు, అభివృద్ధి చెందుతున్న కెరీర్ అవకాశాలు, జీవితాంతం నేర్చుకునే మనస్తత్వం వంటి పలు కీలక అంశాలను విపులంగా వివరించగా విద్యార్థినులు ఆసక్తిగా పాల్గొని తమ సందేహాలను నిపుణులను ప్రశ్నించి నివృత్తి చేసుకున్నారు.

ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థినులను తీర్చిదిద్దేందుకు నిపుణుల ప్రసంగాలు, శిక్షణ కార్యక్రమాలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్, ప్రిన్సిపాల్, ప్లేస్ మెంట్స్,శిక్షణ విభాగ సమన్వయకర్తలు, అధ్యాపకులు, అన్ని 4వ సంవత్సరం బి టెక్ విద్యార్థినులు పాల్గొన్నారు. కార్యక్రమం విద్యార్థినుల్లో కృత్రిమ మేధస్సుపై అవగాహన పెంపొందిం చడంతో పాటు భవిష్యత్ ఉద్యోగ ప్రపంచానికి అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకునే దిశగా స్ఫూర్తినిచ్చిందని నిర్వాహకులు తెలిపారు.

# కృత్రిమ మేధాస్సును చూసి భయపడొద్దు.. అవకాశంగా మలుచుకోండి: కొల్లు రంజిత్

**క్యాపిటల్ వాయిస్,గుంటూరు, జూన్ 27:-** కృత్రిమ మేధస్సు వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ కాలంలో దానిని చూసి భయపడకుండా, కొత్త అవకాశాలను అందిపుచ్చుకునే దిశగా విద్యార్థులు తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని అమెరికాలోని డెల్ టెక్నాలజీస్ సీనియర్ టెక్నాలజీ లీడర్ కొల్లు రంజిత్ పిలుపునిచ్చారు. గుంటూరు జిల్లా పుల్లడిగుంటలోని మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన నిపుణుల సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రపంచవ్యాప్తంగా ప్రతి రంగంలో కృత్రిమ మేధస్సు ప్రభావం స్పష్టంగా కనిపిస్తోందని, భవిష్యత్ ఉద్యోగాల స్వరూపం కూడా వేగంగా మారుతోందని ఆయన తెలిపారు. ఈ మార్పులకు అనుగుణంగా విద్యార్థులు నిరంతరం కొత్త విషయాలు నేర్చుకుంటూ తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు. కేవలం విద్యా అర్హతలు , మార్కులు మాత్రమే కాకుండా సమస్యలను పరిష్కరించే సామర్థ్యం, సృజనాత్మక ఆలోచన, సంభాషణ నైపుణ్యం, బృందంతో కలిసి పనిచేసే లక్షణాలు కూడా ఎంతో అవసరమని చెప్పారు. కృత్రిమ మేధస్సు ఉద్యోగాలను పూర్తిగా తొలగించదని, కొత్త రకాల ఉద్యోగ అవకాశాలను సృష్టిస్తుందని కొల్లు రంజిత్ పేర్కొన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుంటూ మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ముందుకు సాగితే ప్రపంచవ్యాప్తంగా ఎన్నో అవకాశాలు అందుబాటులో ఉంటాయని అన్నారు. నేర్చుకోవడం ఎప్పుడూ ఆపకూడదని, జీవితాంతం అభ్యాసాన్ని కొనసాగించే వారే భవిష్యత్‌లో విజయవంతమైన నాయకులుగా



ఎదుగుతారని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం రెక్టర్ డాక్టర్ ఆర్.శివరామ ప్రసాద్ మాట్లాడుతూ సాంకేతిక విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసం కూడా సమానంగా అవసరమని చెప్పారు.కళాశాల చైర్మన్ మలినేని పెరుమాళ్ళు, కళాశాల డైరెక్టర్ డాక్టర్ కే వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ అప్పారావు, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ డిపార్ట్మెంట్ హెడ్ శ్వేత, అధ్యాపకులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఈ సదస్సులో పాల్గొన్నారు.






## కృత్రిమ మేధస్సు యుగంలో నైపుణ్యాలే విజయానికి మార్గం : కొల్లు రంజిత్

AP:కృత్రిమ మేధస్సు వేగంగా విస్తరిస్తున్న ఈ కాలంలో విద్యార్థులు నిరంతరం కొత్త విషయాలు నేర్చుకుంటూ తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని యూఎస్ఏ సాంకేతిక నిపుణుడు కొల్లు రంజిత్ సూచించారు. గుంటూరు జిల్లా పుల్లడిగుంటలోని మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన అవగాహన సదస్సులో ఆయన ప్రసంగించారు. ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవాలంటే సాంకేతిక పరిజ్ఞానంతో పాటు సమస్యలను పరిష్కరించే సామర్థ్యం, మాట్లాడే నైపుణ్యం, సృజనాత్మక ఆలోచన అవసరమన్నారు.

28 seconds ago


0 0 0